రైతులకు న్యాయం చేయాలి

నారాయణపేట, మార్చి 18: నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని ఏఐకేఎస్ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా డ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్ట ణంలోని ఓ ఫంక్షన్ హాల్లో భూ సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వం దౌర్జన్యంగా పోలీసులను పెట్టి భూ సేకరణ చేయడం సరికాదన్నారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం సేకరిస్తున్న భూమిలో ఒక్కో ప్రాంతంలో ఒక్కో రేటు ఇస్తుందని, హైదరా బాద్ చుట్టూ త్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణలో ఎకరానికి రూ.కోటి ఇవ్వడానికి ముందుకు వచ్చిందని, కాని ఇక్కడ మాత్రం ఎంత ఇస్తే అంత తీసు కోవాలని భయ పెట్టాలని చూస్తుందన్నారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Pothula Sayappa S/o Pothula Mogulappa, age 45 years, Occ: Business, R/o H.No.1-81, Thimmareddypalle Village, of Doultha bad Mandal, Vikarabad Dist., **Applicant / Borrower,** Pothula Mallamma W/o Pothula Sayappa, age 40 years, Occ: Business, R/o H.No.1-81, Thimmareddypalle Village, of Doulthabad Mandal, Vikarabad Dist., **Co-Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot admeasuring 242 Sq.Yrds -2 guntas, out of Sy.No.101/e1/2 situated at Thimmareddypalle Village of Doulthabad Mandal, Vikarabad Dist., **which is bounded as under: East:** GP.Road, **West:** House of Pakirappa, **North:** House of Manikyappa, **South:** GP.Road.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Pathini Venkatramulu S/o Pathini Narayana, age 29 years, Occ: Business, R/o H.No. 2-70, Thimmareddypalle Village of Doulthabad Mandal, Vikarabad Dist., **Applicant / Borrower,** Pathini Narayana S/o Narsappa, age 55 years, Occ: Business, R/o H.No.2-70, Thimmareddypalle Village, of Doulthabad Mandal, Vikarabad Dist., **Co-Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot admeasuring 242 Sq.Yrds -2 guntas, out of Sy.No. 108/u/1/2 situated at Thimmareddypalle Village of Doulthabad Mandal, Vikarabad Dist.,**which is bounded asunder: East:** House of Munnur Baba, **West:** Open plot Yerukali Manikyappa, **North:** GP.Road, **South:** House of Golla Manikyappa.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Golla Keshappa S/o Golla Shyamappa, age 33 years, Occ: Business, R/o H.No.2-53, Thimmareddypalle Village of Doulthabad mandal, Vikarabad Dist., **Applicant / Borrower,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot admeasuring 242 Sq.Yrds -2 guntas, out of Sy.No. 81/u1/3 situated at Thimmareddypalle Village of Doulthabad mandal, Vikarabad Dist., **which is bounded as under: East:** House of B.B Venkatappa, **West:** GP.Road, **North:** House of Bijjaram Parvathamma, **South:** GP.Road.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Gundumal Malhesh S/o G.Pedda Pakeerappa @ Pedda Kirappa, age 25 years, Occ: Business, R/o H.No.4-57, Challapur Village, Doulthabad Mandal, Vikarabad Dist., **Applicant / Borrower** Gundumal Narandamma W/o Pakirappa @ Gundumal Pedda Pakirappa, age 52 years, Occ: Business, R/o H.No.4-57, Challapur Village, Doulthabad Mandal, Vikarabad Dist., **Co-Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot admeasuring 242 Sq.Yrds - 2 guntas, out of Sy.No. 106/C3/2 situated at Challapur Village of Doulthabad Mandal, Vikarabad Dist., **which is bounded as under: East:** CC road, **West:** House of Mala Chandrappa, **North:** House of Veerappa, **South:** Mahila samakhya Building& house of Vadi Baswaraj.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు B.Praveen S/o Ravathpalle Chinna Sayanna @B. Chinna Sayanna, age 42 years, Occ: Business, R/o H.No. 1-44, Thimmareddy palle Village, of Doulthabad mandal, Vikarabad Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot admeasuring 242 Sq.Yrds - 2 guntas, out of Sy.No. 18/3/2 situated at Thimmareddypalle Village of Doulthabad Mandal, Vikarabad Dist., **which is bounded asunder: East:** Seri & House of golla Sayanna, **West:** 10ft Kaccha Road, **North:** open place of Potta Mallesh, **South:** 10ft. CC Road.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Bodampati Prem Kumar S/o Bodampati Srinivas Goud, age 26 years, Occ: Business, R/o H.No.6-102/I, Maddur Village & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** Bodampati Srinivas Goud age 54 years, Occ: Business, R/o H.No.6-102/1, Maddur Village & Mandal, Narayanpet Dist., **Borrower / Prop. Holders,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot admeasuring 242 Sq.Yrds out of Sy.No. 180/B4/1, situated at Maddur Village & Mandal, Narayanpet Dist., **which is bounded as under: East:** Road, **West:** Bodampati Suvarna Land, **North:** Bodampati Suvarna Land, **South:** Road.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kavali Yellappa S/o Kavali Shivappa, age 38 years, Occ: Business, R/o H.No. 5-70/1, S.C Colony, Gudebellur Village, Magoor Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower/ Prop. Holder,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot No.29, admeasuring 150.00 Sq.Yrds out of Sy. No. 50/A3/2 situated at Srinivasa Colony, Gudebellur Gram Shivara of Gudebellur Village, Narayanpet Dist., **which is bounded as under: East:** 20ft wide road, **West:** Plot No.16, **North:** Plot No.30, **South:** 20ft wide road.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు Sumithra W/o Laxman Rao, age 51 years, Occ: Business, R/o H.No.1-5-31/24, Sainath Colony, Narayanapet Town & Dist., **Applicant / Borrower,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot No. 35, admeasuring 133.33 Sq. Yrds out of Sy.No. 477/E & 477/A situated at Pallabuzur Gram Shivar, Narayanpet Town & Dist., **which is bounded as under: East:** Plot No.26, **West:** 20ft Road, **North:** 30ft Road, **South:**Plot No.36.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

SRI VASAVI DEGREE & PG COLLEGE
(Affiliated to Palamuru University)
NEW TOWN, MAHABUBNAGAR - 509001.
WANTED LECTURERS
Applications are invited for the following subjects for the qualified students to teach to Degree & PG Students.
For Degree:- Physics, Mathematics, Botony, Zoology, Computer Science, Statistics, Data- Science, Micro-Biology, Chemistry, Political Science, Commerce, Economics, History, English, Sanskrit, Arabic and Urdu.
For PG:- M.Sc., Maths & Zoology.
Qualification:- P.G. with minimum 55% of marks in concerned subjects and preferable Ph.D.
Candidates should send applications along with the Biodata and Xerox Copies of Certificates in person or through Email/Post within 15 days of this advertisement published to the Correspondent / Secretary of this College.
Email : srivdc_mbnr@yahoo.com
Contact Numbers: 9951198414/9440231629.
Sd/- Principal / Correspondent

కోర్టు తీర్పు అమలు చేయాలి

అంగన్‌వాడీ సిబ్బందికి సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలని మంగళవారం సీఐటీయూ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా నుంచి ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వరకు ర్యాలీ నిర్వహించి మహాధర్నా నిర్వహించారు.
- మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 18

అంగన్‌వాడీల మహాధర్నా, వంటావార్పు

తమ డిమాండ్ల పరిష్కారం కోసం నారాయణపేట పట్టణంలోని మున్సిపల్ పార్కు వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన మహాధర్నా, వంటావార్పు రెండోరోజు మంగళవారం ముగిసింది. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు.
– నారాయణపే టౌన్, మార్చి 18

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

మూడు, నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల జీపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించిన జీపీ కార్మికులు
– నారాయణపేట టౌన్, మార్చి 18

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- పాలమూరు కలెక్టర్ విజయేందిర బోయి

మహబూ బ్‌నగర్, మార్చి 18: శిశుగృహలోని చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. మంగ ళూరం హైదరా బాడ్‌కి చెందిన ఫెర్నాండేజ్ ఫౌండేషన్ మెడికల్ టీం, జనరల్ దవా ఖాన వైద్యులు, ఆర్బీఎస్‌కే వైద్యులతో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరం పరిశీలించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శిశుగృహ చిన్నారులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు ఇంటి వాతావరణంలో పెరి గేలా చర్యలు తీసుకుం టున్నామన్నారు. శిశు గృహలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కావాల్సిన వైద్య సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే జీజీహెచ్ దవాఖానలో చిన్నపిల్లల వైద్యలతో క్రమం తప్పకుండా వైద్యసేవలు అందించి పర్యవేక్షణ పెంచామన్నారు. పోలేటి తేజా ప్రతాప్ ఆధ్వర్యంలోని ఫెర్నాండేజ్ ఫౌండేషన్ మెడికల్ టీం ప్రతి ఒక్క చిన్నారి ఆరోగ్య వివరాలు సేకరించి వారికి సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, ప్రభుత్వ జనరల్ దవా ఖాన సూపరింటెం డెంట్ సంప త్కుమార్ సింగ్, సీడీపీవోలు శైలశ్రీ, రాధిక, ఏసీ డీపీవో వెంకటమ్మ, డీసీపీవో నర్మద తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలి

దేవరకద్ర, మార్చి 18: మండలంలోని ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలేకుండా చూసు కోవాలని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. మంగళవారం తాసీల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్నిశా ఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మండలంలో ఎంపికైన గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్క్ అవుట్ చేసి గ్రౌండింగ్ వేగవంతం చేయాలన్నారు. చదువులో వెనుక బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. ధరణి పెండింగ్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రైతుల పంటలు ఎండిపోకుండా రైతులతో మాట్లాడి నీటి వృథా, ప్రత్యామ్నాయ చర్యలు తీసు కోవాలని అధికారులకు సూచించారు. కార్య క్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఏడీఏ యశ్వంత్‌రావు, ఎంపీడీవో శ్రీనివా స్రావు, ఏవో రాజేందర్ ఆగర్వాల్, ఏఈ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లలకు సరైన శిక్షణ ఇప్పించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 18: దివ్యాంగ విద్యార్థులు ఏ విషయంలో కూడా తక్కువ కాదని.. వారిలోని సృజనాత్మకత, నైపుణ్యాలను గుర్తించి వెలికి తీస్తే ప్రతి భాషంతులుగా మారుతారని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో సమగ్ర శిక్ష, అలింకో సంయుక్తంగా దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా సహాయ ఉపకరణాల పంపిణీ కార్య క్రమం నిర్వ హించారు. కార్య క్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 183 మంది విద్యార్థులకు రూ.16ల క్షలు విలువైన కాలిపర్స్, వినికిడి యంత్రాలు, ట్రైసైకిల్స్, వీల్‌ఛైర్స్, సీపీఛైర్స్, ఎంఆర్‌కిట్స్, రోలేటర్స్, తదితర సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈవో ప్రవీణ్‌కుమార్, సమగ్ర శిక్ష సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, మహబూబ్‌నగర్ అర్బన్ ఎంఈవో లక్ష్మణ్‌సింగ్, ఐఆర్పీలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

రూ.5లక్షలతో ఇంటిని నిర్మించాలి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 18: కొత్త టెక్నాలజీతో పేదలకు రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగ ళూరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో న్యాక్ సెంటర్, హౌసింగ్ కార్పొరేషన్ సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శిక్షణ పొందిన 14మంది మేస్త్రీలకు సర్టిఫికెట్లు అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. శిక్షణ పొందిన మేస్త్రీలకు గృహ నిర్మాణ శాఖ ఐడెంటిటీ కార్డులు అందజేయాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. కార్య క్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వైద్యం భాస్కర్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

నారాయ ణపేట టౌన్, మార్చి 18: జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగ ళూరం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో సొంత స్థలాలున్న 859 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూర య్యాయని, గ్రౌండింగ్ పూర్తి కాని వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. మహిళలకు సోలార్ ప్లాంట్లు, బస్సులు, న్యూ ఎంటర్ ప్రైజెస్ వివరాలను తెలుసుకున్న కలెక్టర్ బ్యాంకు లింకేజీలో రాష్ట్రంలో జిల్లా ర్యాంకు 32గా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. పని తీరు సరిగ్గా లేని ఏపీఎంలపై శాఖాపర మైన చర్యలు తీసుకోవాలని డీఆర్డీవో మొగులప్పను ఆదేశించారు. సమా శేంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఎం హెచ్‌వో సౌభాగ్య లక్ష్మి, జీసీడీవో నర్మద, డీపీవో సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

గ్రామీణ క్రీడలతోనే మెరికల్లాంటి క్రీడాకారులు

● మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

నవా ఖేట, మార్చి 18: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వ హించే క్రీడల తోనే మెరికల్లాంటి క్రీడా కారులు వెలు గులోకి వస్తారని మాజీ ఎంపీ మన్నె శ్రీనివా సెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పల్లెగడ్డలో యూత్ అసో సియేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ఉమ్మడి రంగారెడ్డి, మహబూ బ్‌నగర్ జిల్లాల వాలీబాల్ టోర్న మెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదా నోత్సవ కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను ప్రారంభించారు. హోరా హోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో పడకల్ జట్టు విజేతగా నిలవగా, నవాబ్‌పేట జట్టు ద్వితీయ, మహబూబ్‌నగర్ జట్టు తృతీయ బహుమతులు సాధించాయి. పోటీల్లో గెలు పొందిన జట్లుకు బహుమతులు అందజేసి మాట్లా డారు. ప్రథమ బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ రూ.10వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రతాప్, చెన్నమ్మసత్యయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఆర్గనైజర్లు బాలరాజు, శివ, విజయ్‌కుమార్, శ్రీశైలం, శ్రీకాంత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

కట్టుదిట్టంగా శాంతిభద్రతల పర్యవేక్షణ

- పాలమూరు ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, మార్చి 18: శాంతి భద్రతల పర్య వేక్షణ కట్టుదిట్టంగా ఉండాలని ఎస్పీ జానకి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ ప్రాంతంలో శాంతిభద్రతల పరిర క్షణకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బందిని ఎస్పీ నేరుగా పర్యవేక్షించారు. పౌరుల భద్రత శాంతి, సమాజంలో నేరాలను నివారించే చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ప్రజలకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా శాంతిభద్రతలు కాపాడే విధంగా పోలీసులు అధిక కృషి చేయాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడం, నేరాలను ఆరికట్టడం లక్ష్యంగా ముమ్ముందు మరింత కఠిన చర్యలు తీసుకుం టామని తెలిపారు.

జిజ్ఞాస పోటీల్లో తృతీయ బహుమతి

జడ్చర్ల, మార్చి 18: ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలు నిర్వహించగా.. మంగళవారం ఫలితాలు వెల్లడించారు. ఫలితాల్లో జడ్చర్ల బీఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల నుంచి 5ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా అందులో వృక్షశాస్త్ర ప్రాజెక్టుకు తృతీయ బహుమతి లభించినట్లు వృక్షశాస్త్ర అధ్యాపకులు సదా శివయ్య తెలిపారు. కళాశాలలో పెరిగే వృక్షజాతులు ఎంత మేర కార్బన్ డైఆక్సైడ్ తీసుకుంటాయనే అంశంపై సదా శివయ్య ఆధ్వర్యంలో రవీందర్, ఇందు, మేఘన, శివ సాయి, సహిస్తఅజ్మి ఆరు నెలలుగా చేసిన ప్రాజెక్టుకు తృతీయ బహుమతి లభించినట్లు తెలిపారు. జిజ్ఞాస పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాకబృందం అభినందించింది.

కొత్త మండలాలు ఏర్పాటు చేయాలి

నారాయణపేట, మార్చి 18: కోటకొండ, గార్లపాడును మండలాలుగా ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి రాము, డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ కోరారు. మంగళవారం హైదరా బాడ్‌లో ప్రభుత్వ ముఖ్య సల హాదారు వేంనరేందర్ రెడ్డిని కలిశారు. సీఎం రేవం తెడ్డి గతంలో ఇచ్చిన హామీని గుర్తు చేశారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి మండలాల ఏర్పా టుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

26న 'యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు'

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 18: యూజీసీ నూతన సంస్కర ణలను వ్యతిరేకిస్తూ ఈనెల 26న పాలమూరు యూనివర్సిటీలో 'యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు' నిర్వహించనున్నట్లు పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం వైస్ చాన్స్‌లర్ శ్రీనివాస్, రిజిస్ట్రార్ చెన్నప్ప, అధ్యాపకులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ మాట్లా డారు. కార్యక్రమంలో పీయూ నాయకులు వెంకటేశ్, కావ్య, శంకర్, పావని, బాలు, రఘు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీసీ, రిజిస్ట్రార్, నాయకులు

జిల్లాస్థాయి క్రీడాకారుల ఎంపికలు

నారాయణపేట టౌన్, మార్చి 18: పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసో సియేషన్ ఆధ్వర్యంలో అండర్-14, 16, 18, 20 మెన్ ఉమెన్ విభాగాల్లో 100మీ, 400మీ పరుగు పందెం, జావెలిన్ త్రో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23న హైదరాబా డ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలియ జేశారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసో సియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, కోచ్‌లు హారికా డు, అజయ్, పీఈటీ విద్యా సాగర్, సవిత, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ

మాగనూరు, మార్చి 18: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు డీఈవో గోవిందరాజు వార్షిక పరీక్షల హాల్ టికెట్ల పంపిణీ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం తొమ్మిదో తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమా శేనికి డీఈవో ముఖ్యఅతి థిగా హాజరై మాట్లాడారు. వీడ్కోలు సమావేశ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆక ట్టుకున్నాయని డీఈవో అభినందించారు.

డప్పు, దరువులతో ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

జడ్చర్ల టౌన్, మార్చి 18: అసెంబ్లీ సమా శేల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసా గుతున్న నిరసన రిలేదీ